చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'


# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 21


S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

గురువారం | 13 మార్చి | 2025 | పేజీలు : 4


HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



# ప్రత్యర్థుల పాలిట kk47 (కల్వకుంట్ల కవిత)

- తెలంగాణా ఉద్యమ వనంలో తంగేడు పువ్వు
- తెలంగాణా వ్యతిరేకుల గుండెల్లో తుమ్మ ముల్లు
- బతుకమ్మ అనగానే ఎవ్వరికైనా గుర్తుకు వచ్చేది కవితక్కే
- బతుకమ్మ అనగానే ఎవ్వరికైనా గుర్తుకు వచ్చేది కవితక్కే

ఒక దశలో బతుకమ్మ పండగను కవితమ్మ పండగని తెలంగాణ ఉద్యమకారులు పిలుచుకునేవారంటే తెలం గాణా ఉద్యమంతో కల్వకుంట్ల ఎంతగా మమేకం అయ్యా రో అర్థం చేసుకోవచ్చు. మార్చి 13న కవితక్క పుట్టిన రోజు 47ఏళ్లు నింపుకుని 48లో అడుగుపెడుతున్నారామె. రెండో ప్రపంచ యుద్ధంలో పుట్టి యావత్ ప్రపంచాన్ని భయపెడుతోన్న ఆయుధం ఏ.కే. ఫార్టీ సెవెన్. కల్వకుంట్ల కవిత ఇపుడు కే.కే ఫార్టీ సెవెన్. తెలంగాణా ద్రోహులకు ఈ ఆయుధం పేరు చెబితేనే గుండెల్లో వణుకు. 1978లో ఉద్యమ సూర్యుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు, శోభల దంపతులకు పుట్టిన కవిత చదువుల్లో అపర సరస్వతి. ఆలోచనల్లో పాదరసం. ఇంజనీరింగ్ చదివి ఉన్నత విద్యకోసం అమెరికాలోని మిసిసిపి యూనివర్శిటీలో చేరారు. అక్కడే మాస్టర్స్ కోర్స్ పూర్తి చేసి అద్భుతమైన ఉద్యోగం సంపాదించారు. డాలర్ల ఉద్యోగం చేసుకుంటూ ఏడాదికోసారి హైదరాబాద్ వచ్చి చుట్టాలు పక్కాల ఇళ్లను సందర్శించి అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ ఉండేవారు. ఆ క్రమంలో భాగంగా ఓ సారి బంధు వుల ఇంటికి వెళ్లినపుడు అక్కడ నిజామాబాద్ కు చెందిన అనిల్ రావు తారస పడ్డారు. ఆయన కూడా అమెరికాలో ఇంజనీరింగ్ మాస్టర్స్ కోర్స్ పూర్తి చేసి ఉద్యోగం చేస్తున్నారు. అలా ఇద్దరూ ఒకరినొకరు పరిచయం చేసుకోవడం మనసులు కలవడం..పెద్దలకు తమ సంగతి చెప్పడం కేసీయార్ శోభలు బిడ్డను మనస్ఫూర్తిగా ఆశీర్వదిం చడంతో రెండు రోజుల్లోనే పెళ్లి చూపులు వారంలోనే పెళ్లి అయిపోయాయి. పెళ్లయిన తర్వాత అమెరికా వెళ్లి దంపతులు ఎవరి ఉద్యోగాలు వారు చేసుకుంటూ ఉండేవారు.





అమెరికా వెళ్లి ఉద్యోగాలు చేసుకుంటున్నారు కానీ కవితకు అక్కడ ప్రశాంతత లేకుండా పోయింది. ఎంత సేపూ తెలంగాణా ఉద్యమం గుర్తుకు వచ్చేది. తెలంగాణా సాధన కోసం తమ జాతి జనులంతా ఉద్యమాలు చేస్తోంటే తాము అమెరికాలో ఉద్యోగాలు చేసుకోవడం కరెక్ట్ కాదనుకున్నారు.అప్పటికే మలిదశ తెలంగాణా ఉద్యమానికి కేసీయార్ శంఖారావం పూరించారు.సరిగ్గా ఆ సమయంలోనే అమెరికాలో కవిత రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యారు. చాలా కాలం మంచానికే పరిమితం కావలసి వచ్చింది. ఉద్యమంలో బిజీగా ఉండడంతో కేసీయార్ దంపతులు అక్కడికి వెళ్లే పరిస్థితి



# తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తిన ఎగసిన వేళ

# తండ్రి కేసీఆర్ ఉద్యమాన్ని భుజాలకెత్తుకున్న వేళ



లేదు. ఉద్యమంలో నాన్నకు అండగా ఉందామంటే అమెరికా నుంచి కవిత కదలలేని పరిస్థితి. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కవితకు అన్ని విధాలా తోడుగా నిలిచింది అన్న కేటీయారే. 2004లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని టి.ఆర్.ఎస్. ఎన్నికల బరిలో దిగింది.



ఈ కూటమి అధికారంలోకి వచ్చింది. కేసీయార్ కేంద్ర మంత్రి అయ్యారు. అయితే తెలంగాణా ఇస్తానన్న కాంగ్రెస్ మాట నిలబెట్టుకోకపోవడంతో కేసీయార్ ఎంపీ పదవికి రాజీనామా చేసి ఉద్యమాన్ని ఉధృతం చేశారు.



ఆయన రాజీనామాతో ఖాళీ అయిన ఎంపీ స్థానానికి ఉప ఎన్నిక వచ్చింది. ఆ సమయంలో ఇక నాన్నకు అండగా నిలబడి ఉద్యమాన్ని ఉరకలు పెట్టించాలని కవిత,అనిల్ రావు దంపతులు నిర్ణయించుకున్నారు.



బంగారం లాంటి ఉద్యోగాల కన్నా బంగారు తెలంగాణా సాధన కోసం పోరాడ్డమే తమకు ముఖ్యమనుకున్నారు. ఉద్యోగాలకు రాజీనామా చేసి అమెరికాకు గుడ్ బై చెప్పి హైదరాబాద్ వచ్చేశారు. ఉప ఎన్నికల్లో కేసీయార్ తరపున ప్రచారం చేసి విజయంలో కీలక పాత్ర







# జాతిని జాగృతం చేసి..
# బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసి



ప్రభుత్వమే బతుకమ్మ పండుగను ఊ వైభవంగా నిర్వహించడం మొదలైంది. ఈ క్రమంలోనే బతుకమ్మ పండగ అంటే కవితమ్మ పండగే అనేవారు ఉద్యమకారులు.



కేసీయార్ విజయంతో ఉద్యమానికి కొత్త ఊపు వచ్చింది. 2007లో కవిత ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు. తెలంగాణా ఉద్యమానికి తెలంగాణా సంస్క ృతిని జోడించి తెలంగాణా జాతిని ఏకం చేయాలని కవిత నిర్ణయించారు. తెలంగాణా జాగృతి పేరిట ఒక ఉద్యమ సంస్థను స్థాపించారు. తెలంగాణా సంస్క ృతిని విస్తృతంగా ప్రచారం చేశారు. వాటిని విశ్వ వ్యాప్తంగా తెలియజేసేలా విస్తృతం కార్యక్రమాలు రూపొందించారు కవిత. ఈ క్రమంలోనే తెలంగాణా ప్రజల అత్యంత ముఖ్యమైన పండగ బతుకమ్మను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్లారు కవిత. అంత వరకు బతుకమ్మ పండగ అంటే జిల్లాలకే పరిమితంగా ఉండేది. మొదటి సారి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో బతుకమ్మ పండగను ఆర్భాటంగా నిర్వహించడమనేది కవితతోనే ఆరంభమైంది. ఆ తర్వాత వివిధ ప్రపంచ దేశాల్లో ఉండే తెలంగాణా



ప్రజలు కూడా బతుకమ్మ పండగను సగర్వంగా సంతోషంగా నిర్వహించేలా చేయడంలో కవిత పోషించిన పాత్ర అద్భుతమైనదని ప్రపంచం నలుమూలల నుండి ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇక తెలంగాణా సాధించుకున్నాక కవిత చొరవతో బతుకమ్మ పండగకు రాజయోగమే పట్టింది.









# తొలి ఎన్నికలోనే అద్భుత విజయం

## పార్లమెంటులో తెలంగాణా గళం

రాష్ట్ర సాధన నేపథ్యంలో జరిగిన ఎన్నికల్లో నిజామాబాద్ లోక్ సభ స్థానం నుండి పోటీ చేసిన కవిత లక్షకు పైగా ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. లోక్ సభలో అడుగు పెట్టారు. పార్లమెంటులో తెలంగాణా ప్రజల సమస్యలపై తన గళాన్ని గట్టిగా వినిపించారు. తెలంగాణాకు రావల్సిన నిధులపై కేంద్రాన్ని నిలదీశారు. మరో పక్కనియోజక వర్గ అభివృద్ధికి అహోరాత్రులూ శ్రమించారు. అయితే ఆమె రాజకీయ ప్రత్యర్థులు కుమ్మక్కై ఆమెపై విష ప్రచారం చేయడం పసుపు బోర్డు విషయంలో బిజెపి కాంగ్రెస్ లు రాజకీయాలు చేయడంతో 2019 ఎన్నికల్లో కవిత ఓటమి చెందారు. అయితే ఓడినా ఆమె జనంలోనే ఉన్నారు. ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తూనే ఉన్నారు. 2021లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కి పోటీ చేసి ఘన విజయం సాధించారు. శాసన మండలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి సూచనలు చేస్తూ వచ్చారు. ఎన్నికల్లో ప్రయోజనాల కోసం.. స్వార్థ రాజకీయాలతో కేంద్రంలోని బిజెపి..మరో జాతీయ పార్టీ కాంగ్రెస్ లు కలిసి కవిత ను అప్రతిష్ఠపాలు చేసేందుకు ఢిల్లీ లిక్కర్



స్కాంలో కవితను అన్యాయంగా ఇరికించారు. అయితే న్యాయస్థానాలపైనా వ్యవస్థలపైనా గౌరవం ఉన్న కవిత తనకు జరిగిన అన్యాయంపైనా తనపై బనాయించిన అక్రమ కేసులపైనా న్యాయపోరాటం చేస్తున్నారు. ఇవి చేస్తూనే ప్రజల గోడు వింటూ వారికి ఏం కావాలో అవి చూస్తున్నారు. తన తండ్రి హయాంలో అమలు చేసిన పథకాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చుడంపై నిప్పులు చెరుగుతున్నారు. వరెన్ని కుట్రలు చేసినా తెలంగాణాలో రానున్న ఎన్నికల్లో తిరిగి బి.ఆర్.ఎస్. పార్టీయే ఘన విజయం సాధిస్తుందని కేసీయారే మరో సారి ముఖ్యమంత్రి అవుతారని కవిత అంచనా వేస్తున్నారు. పుట్టిన రోజు సందర్భంగా కవిత మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని.. తెలంగాణా కీర్తి పతాకను ప్రపంచ వ్యాప్తంగా రెప రెప లాడించాలని ఆకాంక్షిద్దాం.

అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405

